జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..

జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

గురువారం | 27-2-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 260 పేజీలు: 4 వెల : రూ.7

# శంభో శంకర







## * వేకువజాము నుంచి అభిషేకాలు, క్షీరాభిషేకాలు * కిటకిటలాడిన శైవక్షేత్రాలు * శ్రీముఖలింగంలో ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ

**శ్రీకాకుళం, ఫిబ్రవరి26(వార్త):** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లాలోని శైవక్షేత్రాలు బుధవారం శివనామస్మరణతో మార్మోగాయి. వేకువజాము నుంచే స్వామి వారికి అభిషేకాలు, క్షీరాభిషేకాలు, రుద్రాభిషేకాలు నిర్వహించారు. ఉదయం నాలుగు గంటలకే భక్తులు ఆలయాలకు తరలివచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. క్యూలైన్లన్నీ కిటకిటలాడాయి. ఎండలు మండుతున్నప్పటికీ భక్తులు స్వామి వారిని దర్శించుకునేందుకు బారులు దీరారు. శ్రీకాకుళం జిల్లా కేంద్రంలో ఉమా రుద్ర కోటేశ్వరస్వామి దేవాలయం, రావివలస ఎండలమల్లికార్జునస్వామి, శ్రీముఖలింగంలో మధుకేశవస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. హరహరమహాదేవ నామస్మరణతో ఆలయాలు మార్మోగాయి. దర్శనాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా ఉండేందుకు ఆలయాధికారులు చర్యలు చేపట్టారు. శ్రీముఖలింగంలో వైద్య ఆరోగ్య శాఖ నాలుగు బృందాలతో శిబిరాలను ఏర్పాటు చేసింది. సిసి కెమేరాలు, డ్రోన్లు ఏర్పాటు చేసి క్యూలైన్లు, తదితరమైన వాటిని కంట్రోల్ రూం ద్వారా నిశితంగా పోలీసులు పరిశీలించారు. శ్రీముఖలింగేశ్వర స్వామిని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ దంపతులు దర్శించుకున్నారు. క్యూలైన్లలో భక్తులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీముఖలింగేశ్వర స్వామి దేవాలయంలో దర్శనాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. గత నాలుగేళ్లుగా ప్రసాదాలు పంపిణీ లేదని ఈ యేడాది ప్రసాదాలు తయారు చేసి పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. అలాగే విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టి, శ్రీకాకుళం జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి సైతం శ్రీముఖలింగస్వామిని దర్శించుకున్నారు. ఈనెల 28న నిర్వహించనున్న చక్రతీర్థ స్నానాలకు సంబంధించి పటిష్ట బందోబస్తుపై జిల్లా పోలీసు అధికారులతో చర్చించారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సీసీ టీవీ కెమెరాల పర్యవేక్షించారు. వంశధార నది పరివాహక ప్రాంతాన్ని కాలినడక ద్వారా సందర్శించి మార్గమధ్యంలో తీసుకోవలసిన భద్రత, బందోబస్తు ఏర్పాట్లు, నదీ పరివాహక ప్రాంతంలో ఏర్పాటు చేయనున్న బారికేడ్లపై అధికారులతో సమీక్షించారు. వారి వెంట ఏఎస్పీ కేవీ రమణ, డీఎస్పీలు డి.ఎస్.ఆర్.వి.ఎస్.ఎన్.మూర్తి, సి. హెచ్. వివేకానంద్, ఇతర పోలీసు అధికారాలు, రెవెన్యూ, ఆలయ, అధికారులు ఉన్నారు.



## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ
# ఎన్నిక నేడే

## * ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకూ * 31 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు * 5035 మంది ఓటర్లు * పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ * పోలింగ్ సిబ్బందికి మెటీరియల్ పంపిణీ * 200 మందితో పటిష్ట బందోబస్తు

**శ్రీకాకుళం, ఫిబ్రవరి26 (వార్త):** జిల్లాలో ఉపాధ్యాయ శాసన మండలి ఎన్నికలకు జిల్లా యంత్రాంగం సిద్ధమైంది. జిల్లాలో 31 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. గురువారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకూ పోలింగ్ జరగనుంది. 5,035 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కోనున్నారు. ఇప్పటికే ఓటర్ స్లిప్పులను కూడా పంపిణీ చేశారు. పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద వీల్ చైర్లు, ఎండ వేడిమి తగలకుండా షామి యానాలు, తాగునీరు, బయోటాయిలెట్లు అందుబాటులో ఉంచారు. కలెక్టర్‌తో పాటు ఎస్పీ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లు పర్యవేక్షించారు.



# భార్యే.. కడతేర్చింది!

## * హడ్కో కాలనీలో అనుమానాస్పద హత్యలో వీడిన మిస్టరీ * రెండు రోజుల్లో ఛేదించిన పోలీసులు



**శ్రీకాకుళం క్రైం, ఫిబ్రవరి 26 (వార్త):** నగరంలోని హడ్కో కాలనీలో రెండు రోజుల కిందట ఓ వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి కేసును పోలీసులు ఛేదించారు. కట్టుకున్న భర్తను భార్యే కడతేర్చిందని నిర్ధారణ కావడంతో నిందితురాలిని అరెస్టు చేశారు. ఈ మేరకు శ్రీకాకుళం సబ్ డివిజనల్ కార్యాలయంలో మీడియాతో బుధవారం నిర్వహించిన సమావేశంలో డీఎస్పీ సీహెచ్ వివేకానంద ఈ కేసునకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. నగరంలోని ఆర్టీసీ బస్సు గ్యారేజ్ పక్కన శివాలయం వెనుక గల టీ ఏజెంట్ వీధికి చెందిన మజ్జి రమేష్(35)తో 2012లో ఒడిశాకు చెందిన శశితో వివాహమైంది. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. రమేష్ నిత్యం మద్యం తాగుతూ భార్య, పిల్లలకు కొడుతుండేవాడు. దీంతో భార్యభర్తల మధ్య గొడవలు జరిగి పోలీస్‌స్టేషన్ వరకూ వెళ్లారు. ఈనెల 24వ తేదీ ఉదయం రమేష్ బియ్యం తెచ్చేందుకు హడ్కో కాలనీలో నివాసం ఉంటున్న తన తల్లి విజయమ్మ వద్దకు వెళ్లాడు. పూటుగా మద్యం తాగి మరికొంత ఇంటికి తెచ్చుకున్నాడు. ఆ సమయంలో కూడా భార్యతో పెద్ద గొడవ చోటుచేసుకుంది. దీంతో శశి చున్నీతో రమేష్ మెడకు వేసి గట్టిగా లాగడంతో అతడు మృతి చెందాడు. దీన్ని కప్పిపుచ్చుకునేందుకు ఇంటి పెరటి తలుపులు తీసి మధ్యాహ్నం 12 గంటల సమయంతో హడ్కో కాలనీలో ఉన్న అత్త మజ్జి విజయమ్మ దగ్గరకు శశి వెళ్లింది. రమేష్ తలుపులు తీయడం లేదని అత్తకు రమ్మని పిలిచింది. వీరిద్దరూ ఇంటి ముందరి తలుపులు కొట్టినా తీయకపోవడంతో, వెనుకనుంచి వెళ్లి చూడగా తలుపులు తీసి ఉండడాన్ని గమనించి లోపలికి వెళ్లి చూశారు. హాల్‌లో రమేష్ విగత జీవిగా పడి ఉండడాన్ని గమనించారు. ఆత్మహత్య చేసుకున్నాడని శశి చెప్పడంతో అత్త విజయమ్మ రెండో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు మృతుడి భార్య శశిని విచారణ చేయగా పొంతనలేని సమాధానం చెప్పింది. దీంతో ఆమెను సీఐ పి.ఈశ్వరరావు అదుపులోకి తీసుకుని తమదైన శైలిలో విచారించగా, భర్తను తానే చంపేసినట్టు ఒప్పుకుంది. నిత్యం వేధిస్తుండడంతో చున్నీతో రమేష్ మెడపై వేసి గట్టిగా లాగడంతో చనిపోయాడని చెప్పింది.

## గంజాయి తరలిస్తున్న
# ముగ్గురు అరెస్టు

**పాతపట్నం, ఫిబ్రవరి 26(వార్త):** పాతపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో పాతపట్నం ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద తమిళనాడు రాష్ట్రం తిరుచునాపల్లి జిల్లాకు చెందిన మోహన్ రాజు పెరుమాల్, శక్తివెల్ కృష్ణన్, గౌతమ్ సెంథిల్ కుమార్ 20 కేజీల గంజాయి తరలిస్తుండగా పట్టుకున్నామని టెక్కలి డీఎస్పీ డీఎస్ఆర్‌వీఎస్ఎన్ మూర్తి తెలిపారు. బుధవారం పాతపట్నం సర్కిల్ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఒడిశాలోని మునుగుడా వెళ్లి 20.85కేజీల గంజాయిని ఈ ముగ్గురు వ్యక్తులు కొనుగోలు చేసి పర్లాకిమిడి నుంచి పాతపట్నానికి ఈ ముగ్గురు వచ్చారన్నారు. అక్కడ నుంచి బస్సులో విశాఖపట్నం వెళ్లి ఆ తర్వాత ట్రైన్‌లో చెన్నై వెళ్లేందుకు వారు ఒక ప్రణాళిక వేసుకున్నారని తెలిపారు. పాతపట్నం ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఈ ముగ్గురు అనుమానాస్పదంగా తిరుగుతుండగా సీఐ వి.రామారావు, ఎస్ఐ లావణ్య, హెచ్‌సీ రెడ్డి, కానిస్టేబుల్ తులసీలు వారిని పట్టుకున్నారన్నారు. వారి బ్యాగులను తనిఖీ చేయగా గంజాయి పట్టుబడిందన్నారు.



జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## పెంకుటిల్లు దగ్ధం



**వంగర, ఫిబ్రవరి 26 (వార్త):** మండలంలోని కింజంగి గ్రామానికి చెందిన గంట లక్ష్మికి సంబంధించిన పెంకిటిల్లు షార్ట్ సర్క్యూట్ వలన బుధవారం పూర్తిగా అగ్నికి ఆహుతైనట్లు గ్రామస్తులు తెలిపారు. ఆమె లేని సమయంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్నిప్రమాదం జరగడంతో సుమారుగా రెండు లక్షల మేర ఆస్తి నష్టం జరిగినట్లు గ్రామస్తులు చెబుతున్నారు. ఆమె ఒంటిపై ఉన్నటువంటి కట్టుబట్టలే మిగిలాయని, నిరుపేదరాలు అయినందున ఈమెను ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ సంఘటన తెలియజేయడంతో రాజా అగ్రిమాపక సిబ్బంది హుటాహుటిన చేరుకొనే సమయానికే పూర్తిగా అగ్నికి ఆహుతైనట్లు చెబుతున్నారు.

# సీబీసీఎన్‌సీ ఆస్తులను పరిరక్షించాలి

**-రత్నకుమార్, యాకబ్‌పై సీఐడీ దర్యాప్తు చేయాలి**

**- ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోవాలి**

**- విజయనగరం ట్రస్టు చైర్మన్ జాన్**




**శ్రీకాకుళం, ఫిబ్రవరి 26(వార్త):** ది కన్వెన్షన్ ఆఫ్ ది బాపిస్ట్ చర్చస్ ఆఫ్ ది నార్తన్ సర్కాస్ ఆస్తులు అన్యాక్రాంతమవుతున్నాయని వాటిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని విజయనగరం సీబీసీఎన్‌సీ ట్రస్టు చైర్మన్ ఆర్ ఎస్ జాన్ తెలిపారు. నగరంలోని తెలుగుబాప్టిస్ చర్చిలో బుధవారం సీబీసీఎన్ సీ ట్రస్టు ప్రతినిధులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీబీఎం మిషన్ వారు సోంపేట నుంచి అవనిగెడ్డ వదరకు అనేక బాప్టిస్టు సంఘాల పేర ఆస్తులను సంపాదించి ఉన్నారని తెలిపారు. ఆ ఆస్తులను 1975లో మద్రాస్ హైకోర్టు తీర్పు ద్వారా సీబీసీ ఎన్‌సీ ట్రస్టు అసోసియేషన్ బదలాయించారని చెప్పారు. 1979లో సీబీసీఎన్‌సీలో వివాదాలు ఏర్పడి అనేక సంఘాలుగా విడిపోయాయన్నారు. దీనిని ఆసరాగా తీసుకొని కొందరు బాప్టిస్టేతరులు వారికి అనుకూలంగా వినియోగించుకుంటూ సీబీసీఎన్‌సీ ఆస్తులను అన్యాక్రాంతం చేసేందుకు యత్నిస్తున్నాయని తెలిపారు. రత్నాకర్, యాకబ్‌లు ఆస్తులను చేజిక్కించుకునేందుకు ప్రయత్నిస్తున్నారని వివరించారు. వారిపై తక్షణమే సీఐడీ కేసు వేసి దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. భీమిలి బాప్టిస్టు చర్చి ఎదురుగా ఉన్న స్థలాన్ని, విజయనగరంలో సీబీఎం యుపీ స్కూల్, బొబ్బిలి సీబీఎం బాలిక హైస్కూల్ అన్యాక్రాంతానికి పాల్పడిన రత్నకుమార్‌ను కరస్పాండెంట్ పదవి నుంచి తొలగించామని చెప్పారు. అదే విధంగా నౌపాడ, కోటబొమ్మాళి స్కూల్స్ స్థలాలను యాకబ్ కబ్జా చేయాలని చూశాడని వివరించారు. సంస్థ కన్వీనర్‌గా కొనసాగుతున్న యాకబ్‌ను తొలగించామని స్పష్టం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వారిపై చర్యలు తీసుకొని సీబీసీఎన్‌సీ ఆస్తులను పరిరక్షించాలని సంస్థ ప్రతినిధులు కోరారు,

# ఎమ్మెల్యే మామిడిని కలిసిన ఎమ్మెల్సీ అభ్యర్థి రఘువర్మ



**పాతపట్నం, ఫిబ్రవరి 26(వార్త):** రేపు జరగబోయే ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఈరోజు పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావును ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కూటమి బలపర్చిన ఎమ్మెల్సీ అభ్యర్థి పాకలపాటి రఘువర్మ కలవడం జరిగింది ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సౌమ్యుడు,నిరంతర పోరాట పటిమ కలిగిన రఘువర్మను నియోజవర్గంలోని ఉపాధ్యాయ ఓటర్లు అందరూ తమ మొదటి ప్రాధాన్య ఓటు వేసి అత్యధిక మెజార్టీతో మరోసారి గెలిపించాలని విన్నవించారు అలాగే గతంలో ఉపాధ్యాయ సమస్యలపై రఘువర్మ చేసిన పోరాటాలకు గాను సత్కరించడం జరిగింది కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పంచతంత్ర విధానంతో కేజీబీవీలను..

# రాష్ట్రంలో ప్రథమస్థానంలో నిలపాలి

**-సమగ్ర శిక్ష విజయనగరం ఏపీసీ**

**డాక్టర్ ఎ.రామారావు.**



**వంగర, ఫిబ్రవరి 26 (వార్త):** పంచతంత్ర విధానంతో విజయనగరం జిల్లాలోని కేజీబీవీ లలో చదువుతున్న ఇంటర్ విద్యార్థులు శత శాతం ఉత్తీర్ణతతో సాధించి రాష్ట్రంలోని ప్రథమ స్థానంలో తీసుకురావడానికి ఉపాధ్యాయులు కృషి తమ వంతు చేయాలని సమగ్ర శిక్ష విజనగరం జిల్లా ఎడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ డాక్టర్ రామారావు సూచించారు. బుధవారంనాడు ఆయన వంగర మండలం కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలిక గురుకుల విద్యాలయం ను ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ముందుగా కేజీబీవీల పరిసరాలను, వంటగదిని ,తరగతి గదులను ,పాఠశాల వాతావరణాన్ని , మౌలిక సదుపాయాలను నిశితంగా పరిశీలించారు . వంటగది పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని వంట సామాగ్రిని సురక్షిత ప్రాంతాల్లో నిలువ చేయాలని సూచించారు. విద్యార్థినిల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. అనంతరం పాఠశాల రికార్డును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. స్టడీ అవర్స్ ను పరిశీలించి విద్యార్థినిలకు కొన్ని పాఠ్యాంశ సంబంధ ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని ఆయన ఆదేశించారు. విద్యార్థులకు మంచి నాణ్యమైన విద్యాబోధన చేయాలని సూచించారు. విద్యార్థినిలతో ముచ్చటించి రానున్న పదవ తరగతి , ఇంటర్ పబ్లిక్ పరీక్షల్లో శత శాతం ఉత్తీర్ణ సాధించుటకు "పంచతంత్ర "విధానం ను అనుసరించి రాష్ట్రస్థాయిలో జిల్లా కేజీబీవీలను ప్రథమ స్థానంలో నిలపాలని ఆకాంక్షించారు. వంగర కేజీబీవీ వాతావరణ చాలా ఆహ్లాదకరంగా, పరిశుభ్రంగా ఉందన్నారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, పిల్లలతో కలసి భోజనం చేసి ఏపీసీ రామారావు సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వంగర కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ బౌరోతు రోహిణి, ఉపాధ్యాయులు, సిబ్బంది ఉన్నారు.




## నవజాత శిశువును కాపాడిన 'శ్రీఆర్‌కే' వైద్యులు



**శ్రీకాకుళం, ఫిబ్రవరి 26(వార్త) :** పర్లాకిమిడికి చెందిన దంపతులకు అతి తక్కువ బరువుతో (758 గ్రాములు) జన్మించిన నవజాత శిశువు ప్రాణాన్ని రక్షించడంలో శ్రీ ఆర్.కే. హాస్పిటల్ వైద్యులు అపూర్వమైన సేవలు అందించారు. 758 గ్రా శిశువుకు శ్రీ ఆర్.కే.మదర్ చైల్డ్ కేర్ హాస్పిటల్ లో ప్రముఖ చిన్న పిల్లల వైద్య నిపుణులు, డా. బాడాన రామకోటేశ్వరరావు గారు, అత్యాధునిక వైద్య సేవలందించి, శిశువు ఆరోగ్యంగా పెరిగేలా చేయడంలో కీలక పాత్ర పోషిం చారు. చిన్న బరువుతో పుట్టినప్పటికీ, వైద్యుల కృషితో శిశువు ఆరోగ్యంగా పెరుగుతుండటం ఆనందదాయకం. ఈ సందర్భంగా డా రామకోటేస్వరావు గారు మాట్లాడుతూ అతి తక్కువ బరువుతో పుట్టిన శిశువులకు హాస్పటల్‌లో అత్యాధు నిక సదుపాయాలతో వైద్యం అందిస్తున్నామని తెలిపారు. శిశువుకు వైద్యం అందించడంలో సహకరించిన గైనకాలజిస్ట్ పద్మావతి, సుందర్‌కి, వైద్య బృందానికి, హాస్పటల్ నర్సింగ్ సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో పీఆర్‌వో రాజు, హాస్పటల్ మేనేజర్ ప్రెసిడెంట్ వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

## బొడ్డపాడులో 1నుంచి రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు



**పలాస, ఫిబ్రవరి 26(వార్త):** పలాస మండలం బొడ్డపాడు గ్రామంలో వచ్చే నెల ఒకటో తేది నుంచి రెండో తేదీ వరకు రాష్ట్ర స్థాయి ఓపెన్ కబడ్డీ పోటీలు జరగనున్నాయి. బొడ్డపాడు యువజన సంఘం 71వ వార్షికోత్సవం సందర్భంగా ఈ పోటీలు నిర్వహిస్తున్నామని సంఘము అధ్యక్షులు తామాడ క్రాంతి తెలిపారు. కార్యక్రమంలో భాగంగా మార్చి 1న బహిరంగ సభ ఉంటుందని చెప్పారు. సభకు ఉపన్యాసకులుగా ఎన్ వేణుగోపాల్ (వీక్షణము పత్రిక ఎడిటర్), రాష్ట్ర మానవహక్కుల రాష్ట్ర సంఘము అధ్యక్షులు కె.వి. జగన్నాథం, కుల నిర్మూలన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు మిస్క కృష్ణయ్య, డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ గౌరవ అధ్యక్షులు కోత ధర్మారావు, పికెఎస్ జిల్లా అధ్యక్షుడు మద్దిల ధర్మారావు, అమరవీరుల బంధుమిత్రుల కమిటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తామాడ త్రిలోచనారావు, టెక్కలి డివిజన్ రైతాంగ మాజీ అధ్యక్షుడు దాసరి శ్రీరాములు, రైతాంగ సమస్యల సాధన కమిటీ అధ్యక్షులు మామిడి మాధవరావు పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో ప్రజా కళా మండలితో సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని వివరించారు. ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు భారీ బహుమతులు ఉంటాయని తెలిపారు. ప్రథమ బహుమతిగా 40 వేలు రూపాయలతో పాటు షీల్డ్, సెకండ్ ప్రైజ్ గా 30 వేల రూపాయలతో పాటు షీల్డ్, తృతీయ బహుమతిగా 20 వేలతో పాటు షీల్డ్, నాలుగవ బహుమతిగా పది వేలు రూపాయలు తో పాటు గిఫ్ట్ ఇవ్వనున్నట్టు తెలిపారు. కబడ్డీ మ్యాట్ మీద ఆడించ నున్నట్టు తెలిపారు. ఈ నెల 28 లోపల క్రీడాకారులు తమ పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.

## జనసేన ఆవిర్భావ దినోత్సవ సమన్వయకర్తగా రాజు



**ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 26(వార్త):** జనసేన ఆవిర్భావ దినోత్సవం మార్చి 14న పిఠాపురం వేదికగా జరుగుతున్న విషయం విదితమే. ఆ దినోత్సవం సమన్వయకర్తగా ఇచ్ఛాపురం నియోజకవర్గానికి చెందిన జనసేన పార్టీ నాయకుడు దాసరి రాజుని నియమించారు. దీనిపై నియోజకవర్గ జనసేన నాయకులు, వీర మహిళలు ఆనందం వ్యక్తం చేశారు.

## ఒడిశా సరిహద్దులో మందస వాసి మృతి

**మందస, ఫిబ్రవరి 26(వార్త):** మందస పట్టణానికి చెందిన మువ్వా వాసుదేవరావు(68) అనుమానస్పదంగా మరణించాడు. కుటుంబీకులు విశాఖపట్నంలో ఉండగా.. వాసుదేవరావు ఇక్కడ, అక్కడ తిరుగుతూ కాలం వెళ్లదీస్తున్నారు. ఆంధ్రా-ఒడిశా సరిహద్దు ప్రాంతమైన చొంపుపురం వెళ్లిన ఆయన అపస్మారక స్థితికి చేరుకున్నారు. కొంతమంది సపరిచర్యలు చేపట్టారు. సంఘటనా స్థలంలో విడిచి వెళ్లగా.. ఉదయానికి ఆయన మరణించాడు. తల వెనుక భాగంగా దెబ్బ తగిలి ఉండడంతో, విశాఖ పట్నం నుంచి వచ్చిన కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని, వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## వంగరలో గడ్డివాములు, జీడి, టేకు చెట్లు ఆహుతి



**వంగర, ఫిబ్రవరి 26 (వార్త):** వంగరలో ఆర్సీఎం చర్చి దగ్గరలో ఉన్న కర్రి రాములుకు చెందిన గడ్డి కుప్ప, దేవకీవాడ రామినాయుడు, రౌతు అసిరినాయుడుకు చెందిన మామిడి జీడు టేకు చెట్లు బుధవారం అగ్ని ప్రమాదానికి గురైనట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ ఘటనపై గ్రామస్తులే రాజాం అగ్నిమాపక సిబ్బంది కి వారు తెలియజేయడంతో నేను వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. మిగిలిన మరి కొంతమంది రైతులు ఆస్తికి నష్టం వాటిల్లకుండా అగ్ని మాపక దళం చర్యలు చేపట్టింది. నష్టపోయిన రైతన్నలు లబోదిబోమంటున్నారు.

## నామినేషన్‌కు అర్హులం కాదా?

**- దొడ్డి దారిన గవర్నింగ్ బాడీ ఎన్నికల నిర్వహణకు సన్నాహాలు**

**-సంఘం ఆస్తుల కాజేయడానికి వికృత చేష్టలు**

**-కన్యకా పరమేశ్వరి సంఘం పూర్వ అధ్యక్షుడు రాజా శ్రీకాంత్**



**పలాస, ఫిబ్రవరి 26(వార్త):** కాశీబుగ్గ వాసవి కన్యకా పరమేశ్వరి వైశ్య సంక్షేమ సంఘం అధ్యక్ష పదవికి పోటీ చేసేందుకు తనకు లేని అర్హత ఏమిటి? ఇతరులకు ఉన్నది ఏంటని చెప్పాలని ఆ సంఘం పూర్వ అధ్యక్షులు కొంచాడా రాజా శ్రీకాంత్ సూటిగా ప్రశ్నించారు. బుధవారం స్వగృహంలో ఆయన విలేకరులతో మాట్లాడారు రెండు రిజిస్టర్ నెంబర్లతో ఇప్పటికే ఉండే మరొక రిజిస్ట్రేషన్ చేయడానికి సన్నా హాలు చేస్తూ ఆస్తులు అన్యాక్రాంతం కావడానికి ద్వారాలు తెరుస్తున్నారని సంఘ మాజీ అధ్యక్షుడు రాష్ట్ర సంఘ ప్రధాన కార్యదర్శి రాజ శ్రీకాంత్ కొంచాడా విలే కరుల సమావేశంలో విరుచుకుపడ్డారు. సంఘ ఎన్నికల్లో భారత రాజ్యాంగానికి విరుద్ధంగా అధ్యక్ష అభ్యర్థి వయోపరిమితి 50 సంవత్సరాలు పెడుతూ అదేవిధంగా పోలీస్ స్టేషన్ లో కానీ కోర్టులో గాని కేసులు వేసిన వారు పోటీకు అనర్హులని నిబంధనలు విధించడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. తనపై కోటిని రమేష్ సంఘ భవనంలో అతను అధ్యక్షునిగా వ్యవహరించిన కాలంలో ఆదాయ వ్యయాలు అడిగాడని దాడి చేస్తే తాను పోలీసులను ఆశ్రయించానని, గతంలో 50 సంవత్సరాలు వయోపరిమితి విధిస్తే రాజ్యాంగ విరుద్ధమని భావించి కోర్టును ఆశ్రయించానని తెలిపారు తనపై దాడి చేస్తే పోలీస్ స్టేషన్ కాకుండా పోస్ట్ ఆఫీస్ కి వెళ్దామా అని ఎద్దేవా చేశారు. పోలీస్ స్టేషన్కు కోర్టుకు వెళ్లే హక్కు రాజ్యాంగం ప్రతి పౌరుడికి కల్పించిందని అటువంటి హక్కును కాలరాస్తూ సంఘం ఎన్నికల నిబంధన విధించడం దారుణమని మండిపడ్డారు. తన పూర్వ అధ్యక్షుడు ఓన కృష్ణారావు సంఘం భవన నిర్మాణాలు పాతిక లక్షలు చేస్తూ 17 లక్షలు తన హయాంలో సంఘ ఖాతాలో జమ చేశారని, తన హయాంలో కూడా కరోనా సమస్య ఉన్నప్పటికీ షాప్ రెంట్లు కళ్యాణ మండపం బుకింగులు సంఘం కి రావ లసింది నిధులు రాకపోయినప్పటికీ సంక్షేమ ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తూ రూ.8,65,000 బ్యాంకులో డిపాజిట్ చేశానని తెలిపారు. ఇప్పటి అధ్యక్షుడు ఎంత జమ చేసింది బహిర్గతం చేయాలని, శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తనకు ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కల్పించాలని కోరారు. కాశీబుగ్గ వైశ్యులు కూడా దీనిపై పూర్తిగా బహిరంగంగా చర్చించి నిలదీయాలని కోరారు.

## సంఘం విధి విధానాలకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలి

**-వ్యక్తిగత ఆరోపణలు తగదు**

**-సంఘం పురోభివృద్ధికి ప్రతి ఒక్కరూ తోడ్పడాలి**

**పలాస, ఫిబ్రవరి 26(వార్త):** వైశ్య సంఘం విది,విధానాలకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని, లేనియెడల ఎంతటి వారైనా సరే క్రమశిక్షణ చర్యలు తప్పవని కాశీబుగ్గ వైశ్య సంఘం గవర్నింగ్ బాడీ సభ్యులు కోట్నీ రమేష్, కె.వి. గోపాలకృష్ణ లు అన్నారు. బుధవారం మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని స్థానిక శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయ ప్రాంగణంలో వారు విలేకరులతో మాట్లాడుతూ సంఘం పురోభివృద్ధికి ప్రతి ఒక్కరూ తొడ్పడాలని అన్నారు. వ్యక్తిగత దూషణల వలన కులాన్ని కించపచడమేనని మనోవేదనకు గురయ్యారు. రాజా శ్రీకాంత్ కులానికి చేస్తున్న చులకనతో ప్రతి ఒక్క సభ్యులు తలదించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మధ్యకాలంలో సోషల్ మీడియాలో వస్తున్న తప్పుడు ఆరో పణలు అవాస్తవమని ఖండించారు. రాజా శ్రీకాంత్ అధ్యక్షునిగా ఉన్నప్పుడు అమ్మ వారి ఆభరణాలు ఒక ఏడాది పాటు ఆయన ఆధీనంలో ఉంచుకున్నారని, దీనిపై అప్పటి మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు కూడా ఆయనకు మందలించారని ఇది వాస్తవం కాదా అని మండిపడ్డారు. గతంలో మా ఇరువురి మధ్య (రాజా శ్రీకాంత్ కి కోట్ని రమేష్ కి )జరిగిన చిన్నచిన్న ఘర్షణలకు సంఘ పెద్దలు ఇరువురికి మందలించడం జరిగిందన్నారు. పాత ఫోటోలు, వీడియోలు పెట్టి సంఘములో నన్ను కించపరచడం సమంజసం కాదని అన్నారు. ఒక దురాభిప్రాయంతోనే నాపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. తప్ప మరో ఆరోపణ లేదని రమేష్ తెలిపారు. ఒకానొక దశలో ఆలయ అభివృద్ధికి ఎంతో కష్టపడ్డారని చెప్పుకొచ్చారు. ఈ సంఘములో ప్రతి ఒక సభ్యుడు నామినేషన్ వేయడానికి అర్హులేనని నామినేషన్ లు ముగిసిన తర్వాత పరిశీలన అనంతరము గవర్నింగ్ బాడీ అర్హులైన అభ్యర్థులను నిర్ణయిస్తుందని అన్నారు. ఇంతవరకు రాజా శ్రీకాంత్ అనే వ్యక్తి నామినేషన్ పత్రం తీసుకోవడానికి రాలేదని అన్నారు. అధ్యక్ష పదవి ముగిసిన తర్వాత సంఘము యొక్క ఆర్థిక లావాదేవీలు లెక్క చెప్పకపోగా ,38 వేల రూపాయలు అప్పగించలేదని, అలాగే సంఘము యొక్క పుస్తకాలు కూడా అప్పగించలేదని ఆరోపించారు. ఈ సమావేశంలో ఎస్ వి కృష్ణ, కొంచాడ భీమారావు తదితరులు పాల్గొన్నారు.



# కూటమి అభ్యర్థి రఘువర్మ విజయం ఖాయం



**పలాస, ఫిబ్రవరి 26(వార్త) :** కూటమి ప్రభుత్వ బలపరిచిన ఎమ్మెల్సీగా రఘువర్మ గెలుపు ఖాయమని పలాస టిడిపి సమన్వయకర్త వెంకన్న చౌదరి, ఏపీ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబురావులు అన్నారు. గురువారం జరగబోయే ఎం. ఎల్. సి ఎన్నికల్లో భాగంగా ఎన్నికల పరిశీలకులు రామినాయుడు గారితో నియోజకవర్గ నాయకులతో పలాస నియోజకవర్గ సమన్వయకర్త వెంకన్న చౌదరి పలాస శాసనసభ్యులు వారి కార్యాలయంలో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గెలుపు కోసం శ్రమించవలసిన అవసరం ఉంది అన్నారు. విజయంతో కూటమి ప్రభుత్వానికి గిఫ్ట్ అందించాలని కోరారు. ఎమ్మెల్సీ అభ్యర్థిగా రఘువర్మ గెలుపు నల్లేరుపై నడకని దిమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో వజ్జ బాబురావు, పీరికట్ల విఠల్ రావు, లోడగల కామేష్, సూరాడ మోహనరావు, కుత్తుమా లక్ష్మణ్ కుమార్, అరసవల్లి ఉమామహేశ్వరరావు, యవ్వారి మోహనరావు, గురిటి సూర్యనారాయణ, చంద్రశేఖర్ త్యాడి, టంకాల రవిశంకర్ గుప్తా మరియు ఇతరులు పాల్గొన్నారు.

# శత శాతం ఉత్తీర్ణతకు ఉపాధ్యాయులు కృషి చేయాలి

**-అంబేద్కర్ గురుకులం**

**ఉమ్మడి జిల్లాల కో-ఆర్డినేటర్ రూపావతి**



**వంగర, ఫిబ్రవరి 26 (వార్త):** ఇంటర్, టెన్త్ పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు శతశాతం ఉత్తీర్ణత సాధించడానికి ఉపాధ్యాయుల కృషి చేయాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం విజయనగరం, పార్వతీపురం మన్యం ఉమ్మడి జిల్లాల సమన్వయకర్త ఎస్ . రూపావతి సూచించారు. బుధవారం వంగర మండలంలోని మద్దువలస గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం పాఠశాలను సందర్శించారు. అనంతరం ఆమె ఏటిఎల్ ల్యాబ్, తరగతి గదులు, ల్యాబ్ లో ఉన్న ప్రాజెక్టును పరిశీలించి విద్యార్థులు తగు సూచనలు చేశారు.కూరగాయల్ని, అక్కడ ఉన్న సరుకులను పరిశీలించి బాగున్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. మెస్ లో భోజనం పిల్లలు సదుపాయాలు, పాఠశాల,వసతి గృహం పరిసర ప్రాంతాలను సందర్శించారు. ఇంటర్, పదో తరగతి పబ్లిక్ పరీక్షలు రాయబోయే విద్యార్థులకు తగు సూచనలు సలహాలు అందిస్తూ శతశాతం ఉత్తీర్ణత సాధించడానికి సూచనలు ఇచ్చారు. భోజనశాల కి వెళ్లి పరిశీలించి మధ్యాహ్న భోజనాన్ని పిల్లలతో కలిసి ఆమె భోజనం చేశారు. చదువులో వెనుకబడిన విద్యార్థులకు ఉపాధ్యాయులతో ప్రత్యేక తర్ఫీదునిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మద్దవలస అంబేద్కర్ గురుకులం ప్రిన్సిపాల్ ఎస్ .పద్మజ, ఉంగరాడ మెట్ట అంబేద్కర్ గురుకులం ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రావు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# శివనామ స్మరణతో మార్మోగిన శైవ క్షేత్రాలు



**మందస, ఫిబ్రవరి 26(వార్త):** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మందస మండలంలోని శివుని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. వేకువజామునుంచే భక్తులు పూజలు ప్రారంభించారు. ఆలయాలను నిర్వాహకులు సుందరంగా అలంకరించారు. ప్రతీ ఆలయంలో భజనలు, భక్తి సంగీత కార్యక్రమాలు జరిగాయి. భక్తులు ఎక్కువగా రావడంతో క్యూలైన్లు నిండిపోయాయి. శివరాత్రికి పొత్తంగిలోని పొత్తీశ్వరుని దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తుండగా, చాలామంది భక్తులు ఈ ఆనవాయితీని కొనసాగించారు. పలు ఆలయాల్లో భక్తులకు అన్నదానం చేశారు. పురాతన దేవాలయమైన పిడిమందసలోని వైద్యనాథీశ్వరుని ఆలయం, మందస పట్టణంలోని బొటేశ్వర ఆలయం, హరిపురంలోని ఉమాసోమేశ్వరాలయం, బిన్నళమదనాపురంలోని శ్రీజగదీశ్వరాలయం, అంబుగాంలోని శ్రీఅన్నపూర్ణేశ్వరి సహిత కాశీవిశ్వేశ్వర ఆలయం, మఖరజోలలోని శ్రీరామలింగేశ్వర ఆలయాలు భక్త సందోహంతో నిండిపోయాయి. గిరిజన గ్రామమైన బంసుగాంలోని శివాలయంలో గిరిజనులు మహా శివరాత్రి వేడుకలను వైభవంగా నిర్వహించారు. శ్రీవాసుదేవ పెరుమాళ్ళస్వామి దర్శించుకుని, ఆల యంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు శివాలయాల్లో ప్రత్యేక పూజలు చేసి, రాత్రంతా జాగారాలు చేశారు.

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
గురువారం 27 ఫిబ్రవరి 2025


## శ్రీకాకుళం

## ఘనంగా రుద్రాభిషేకం

**పలాస, ఫిబ్రవరి 26(వార్త):** మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా బుధవారం శ్రీ సత్యసాయి విద్యావిహార్ రామకృష్ణపురము నందు రుద్రాభిషేక కార్యక్రమము నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సత్య సాయి విద్యా విహార్ ట్రస్ట్ చైర్మన్ మల్లా రామేశ్వరం మాట్లాడుతూ రుద్రాభిషేకం చేస్తే గాని సకల పాపాలు హరించిపోతాయని నమ్మకమని చెప్పారు. శివునికి శివరాత్రి సందర్భంగా విభూదితో అభిషేకం చేయడం చాలా శ్రేష్టకరమని చెప్పారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ దంపతులు, ప్రిన్సిపాల్ ప్రీతీచౌదరి దంపతులు, ఉపాధ్యాయులు, వార్డెన్స్, విద్యార్థులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.



### మహేంద్రగిరికి పోటెత్తిన భక్తులు

**మందస, ఫిబ్రవరి 26 (వార్త):** తూర్పు కనుమల్లో ఎత్తైన పర్వతాలుగా గుర్తింపు పొందిన మహేంద్రగిరుల యాత్రకు భక్తులు పోటెత్తారు. పురాతన చరిత్రకు సంబంధించిన ఆనవాళ్లు ఉండడంతో మహాశివరాత్రి రోజున భక్తులు భారీగా మహేంద్రగిరులపైకి వెళ్లారు. మందస మండలం లోని సాబకోట పంచాయతీ నుంచి రాజబస మీదుగా పంచ పాండవుల ఆలయాలకు నడక దారి ఉండేది. ఈ రహదారి మీదుగానే భక్తులు మూడు రోజుల పాటు ఆలయాలను దర్శించుకోవడానికి వెళ్లేవారు. రాత్రివేళల్లో పయనించి, తెల్లవారి సూర్యోదయంతో పాటు ధర్మరాజు, కుంతీ, భీమ, అర్జున, నకుల, సహదేవుల ఆలయాలను దర్శించుకునే వారు. మందస సరిహద్దు ప్రాంతంలోని ఒడిశా భూభాగంలో రహదారి నిర్మాణం ఒడిశా ప్రభుత్వం చేస్తోంది. దీంతో భక్తులు మహేంద్రగిరుల రాకపోకలకు సదుపాయం కలిగింది. దారి పొడవునా గిరిజన సంస్కృతి, సంప్రదాయాలతో పూజలు జరుగుతాయి. సముద్రమట్టానికి భీముని ఆలయం సుమారు 5వేల అడుగుల ఎత్తులో ఉంది. భీముని కోవెల కింది ప్రాంతంలో మిగిలిన ఆలయాలున్నాయి. ఒకప్పుడు ఈ ఆలయాలను దర్శించుకోవడంతో ఎంతో కష్టంగా ఉండేది. నేడు వాహనాలు ఆలయాల సమీపం వరకు వెళ్లుండడంతో భక్తుల తాకిడి పెరిగింది. ఒడిశాలోని గంజాం, గజపతి జిల్లాలో మీదుగా.. ఆంధ్రాలోని మందస మండలం నుంచి రెండు దారులున్నాయి. ఒడిశా మీదుగానే భక్తులు ఈ ఏడాది ఎక్కువగా వెళ్లారు. భక్తులకు స్వచ్ఛంద సంస్థలు, దాతలు పులిహోర, మజ్జిగ, మంచినీరు అందించారు. పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. పంచపాండవుల ఆలయానికి మందస మండలంలోని పొత్తంగిలో శ్రీపొత్తీశ్వరాలయానికి సంబంధం ఉంది. దీంతో గిరి యాత్ర చేసుకున్న భక్తుల పొత్తీశ్వరుని దర్శించుకుంటారు.



# హరోం..హర..!

- -గ్రామ..గ్రామాన మహాశివరాత్రి సందడి.
- - ఆలయాలకు పోటెత్తిన భక్తులు
- -శివనామస్మరణతో మార్మోగిన ఆలయాలు
- - అర్ధరాత్రి లింగోద్భవ పూజలు



**పలాస, ఫిబ్రవరి 26(వార్త):** హర హర మహాదేవ శంభో శంకర అని మార్మోగుతున్న శివాలయాలు మహా శివరాత్రి పర్వదినాన ఆలయాల్లో భక్తులు కిటకిటలాడుతున్నారు.

వేకువజామున లేచి తలాంటి స్నానాలు చేసే మహిళలు రాత్రి రెండు గంటలకి శివాలయాలకు చేరుకొని తమ యొక్క భక్తి శ్రద్దలతో పూజలు చేశారు. శివరాత్రి సందర్భంగా పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలోనే శివాజీ నగర్ ఉమా రుద్ర కోటేశ్వర ఆలయంలో అలాగే పురుషోత్తపురం శివాలయంలో కాశిబుగ్గ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వర ఆలయంలో రామాలయంలో గల శివాలయంలో అలాగే పద్మనాపురం శివాలయం లోనూ పలాస ఉదేపురం శివాలయంలోనూ కాశీబుగ్గ డెంకి వీధి శివాలయంలో భక్తుల కితకిట లాడారు. పలు ఆలయాల్లో తీర్థప్రసాదాలకు దాతలు ముందుకు వచ్చారు. ఆలయాల్లో వచ్చిన భక్తులకు ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటన ఏర్పడకుండా పోలీసులు రెవెన్యూ సిబ్బంది మున్సిపల్ సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకున్నారు.



**సంతబొమ్మాళి, ఫిబ్రవరి 26(వార్త):** మహా శివరాత్రి పర్వదినాన నౌపడ, సంతబొమ్మాళి, కోటపాడు, బోరుభద్ర, ఆకాశ లక్కవరం, దండుగోపాలపురం, వల్లేవలస, మూలపేట తదితర గ్రామల్లోని శివాలయాలు బుధవారం భక్తులతో కిటకిటలాడాయి. నౌపడ రామలింగేశ్వర ఆలయంలో భక్తులు ప్రత్యేక అభిషేకాలు, విభూతి అభిషేకం ఘనంగా నిర్వహించి అర్ధరాత్రి లింగోద్భవ పూజలు చేశారు. పాలపోలమ్మ ఆలయం సన్నిధిలో సహస్ర దీపాలంకరణ నిర్వహించారు. మూలపేట ముక్తేశ్వరాలయంలో జీరు భీమారావు, కోట నారంనాయుడు, జీరు సుందరరావు ఆధ్వర్యంలో నవగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంతబొమ్మాళి ఉమా పాలేశ్వర స్వామి ఆలయంలో అఖండ దీపారాధన మహాలింగోద్భవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. కూర్మనాథపురంలో రామలింగేశ్వర స్వామి వారికి మహా రుద్రాభిషేకం శాస్త్రోక్తంగా నిర్వహించారు. కాపుగోదాయివలస అర్ధనారీశ్వర లింగానికి భక్తులు విశేష పూజలు నిర్వహించారు. గత నాలుగు రోజుల నుండి ద్వాదశ జోర్లింగం, శివకోటి శివలింగ ప్రతిష్ట మహోత్సవం, శివపార్వతుల కళ్యాణం నిర్వహించారు. కోటి వత్తులతో ఏకదీపం దీపారాధన జరిపారు బోరుభద్ర వల్లేవలస, మర్రిపాడు, జగన్నాధపురం, కొల్లిపాడు దండుగోపాలపురం తదితర శివాలయాల్లో భక్తులు తమ భక్తి పారవశ్యాన్ని చాటుకున్నారు. శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని పలు శివాలయాల్లో ఆధ్వర్యంలో ఏకః భజనలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆకాశలక్కవరంలో స్వామివారికి విశేష పూజలతో పాటు అన్న సమారాధన భోజనాలు ఏర్పాటు చేశారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ ప్రతినిధులు, పోలీసులు ఏర్పాట్లు చేశారు.



### -ముగిసిన మహాకుంభమేళా ఉత్సవాలు

**శ్రీకాకుళం, ఫిబ్రవరి 26(వార్త):** శ్రీకాకుళంలో జరిగిన మహాకుంభమేళా ముగింపు ఉత్సవాల్లో బుధవారం అధిక సంఖ్యలో భక్తజనసందోహం పాల్గొన్నారని, లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ జోన్ చైర్మన్ పొన్నాడ రవికుమార్ తెలిపారు. శ్రీకాకుళం నాగావళీ నదీ గర్భం, ఉమారుద్ర కోటీశ్వర ఘాట్ వేదికగా భారతీయ సంస్కృతి సంప్రదాయాలను అనుసరించి మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా నాగావళి నదీ గర్భంలో విశేష కార్యక్రమాలు జరుగుతున్నాయని, బుధవారం బ్రహ్మ భాస్కరబట్ల శ్రీరామ శర్మ ఆధ్వర్యంలో బ్రాహ్మీకాలం నుంచి సుప్రభాత సేవ, బ్రాహ్మీ కాల అభిషేకము అర్చనలతో కార్యక్రమాలు మొదలయ్యాయన్నారు. ఉదయం యోగా సాధకులచే యోగ నిరూపణం, సామూహిక అభిషేకములు, హవనములు, అర్చన, అభిషేకం జరిగాయన్నారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ మెంటార్ నటుకుల మోహన్, యోగా గురువులు, సాధకులు తంగి స్వాతి, నాగ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### భక్తుల శివనామస్మరణతో హోరెత్తిన సంగాం సంగమేశ్వర స్వామి ఆలయం

**వంగర, ఫిబ్రవరి 26 (వార్త):** మహాశివరాత్రి సందర్భంగా సంగాం శ్రీ సంగమేశ్వర స్వామి దేవాలయం భక్తులతో కిటకిటలాడి హోరెత్తింది. భక్తులు వేకువజాము నుండి ఆటోలు ద్విచక్ర వాహనాలు ఎడ్లబండ్లు బస్సులలో సంగాం గ్రామాన్ని చేరుకొని మూడు నదులు కలిసే ముద్దుగుమ్మమైన త్రివేణి సంగమంలో నదీ స్నానాలు ఆచరించి శ్రీ స్వామివారికి దర్శించుకున్నారు. సుధీర గ్రామాల నుండి వచ్చే భక్తులు ముందురోజే సంగాం గ్రామము చేరుకుని వేకుజామునే సంగమేశ్వర స్వామి దర్శించుకున్నారు. ఉదయాన్నే భక్తులు,స్వామివారినిదర్శించుకుంటూ తొమ్మిది గంటల తరువాత భక్తులు రద్దీ అధికంగా పెరగడంతో క్యూలైన్లో భక్తులు నాన్న ఆస్తులు పడి గంటల తరబడి నిలబడక తప్పలేదు, భక్తులు క్యూలైను లో కొన్ని గంటలు నిలిచేసరికి భక్తులు ఉపవాసంతో ఉండడంతో కొంతమంది భక్తులు క్యూలైన్లో సొమ్మసిల్లి పోయారు. కొంతమంది భక్తులకు బిపి షుగర్ పెరిగిపోవడంతో భక్తులు క్యూలైన్లో పడిపోవడంతో





వెంటనే వంగర వైద్యాధికారి సిహెచ్ జ్యోతి వారి సిబ్బందితో వైద్య పరీక్షలు నిర్వహించారు. దర్శనానికి వచ్చే కొంతమంది భక్తుల్లో వారి వారి కుటుంబాల్లో స్వర్గస్తులైన వారికి త్రివేణి నది తీరాన పిండ ప్రదానాలు చేశారు. అలాగే భక్తులు త్రివేణి నది స్నానాలు ఆచరించి తదుపరి సాలగ్రామ దానాలు ఆచరించారు.స్వామివారిని దర్శించుకునుటకు వచ్చే భక్తులకు అన్నప్రసాదాన్ని వీరఘట్టం మండలం నీలానగరం సర్పంచ్ వావిలపల్లి పురుషోత్తంనాయుడు.. పురాతన రావి చెట్టు దగ్గర ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ఏర్పాటు చేశారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని స్థానిక ఎంపీపీ ఉత్తరావల్లి సురేష్ ముఖర్జీ ప్రారంభించారు. ఈ అన్న సమారాధన కార్యక్రమంలో వేలాది మంది భక్తులు పాల్గొన్నారు. స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులను దృష్టిలో పెట్టుకొని ఆలయ కమిటీ చైర్మన్ బోన్ ఆనందరావు. ఈవో శ్యామలరావు. ఆలయ ప్రాంగణంలో నీడ కోసం సామ్యాల్ను ఏర్పాటు చేశారు. క్యూ లైన్లో ఉన్నటువంటి భక్తులకు వాటర్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. భక్తులను దృష్టిలో పెట్టుకొని పోలీస్ శాఖ వారు డి.ఎస్.పి, రాఘవులు, రాజాం రూరల్ సిఐ సిహెచ్ ఉపేంద్రరావు, వంగర ఎస్సై షేక్ శంకర్ భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగనివ్వ కుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. వంగర ప్రాథ మిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.

Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546